మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## పల్స్ పోలియో ప్రారంభించిన ఎమ్మెల్యే

పటాన్ చెరు:అక్టోబర్ 12,ప్రభాతవార్త: దేశ వ్యాప్త పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం పటాన్ చెరు పట్టణంలోని జిహెచ్ఎంసి కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి విధిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు. పోలియో రహిత దేశంగా మార్చడమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అమీన్ పూర్ లో జాతీయ పోలియో టీకా కార్యక్రమం

**అమీన్ పూర్,అక్టోబర్ 12 (ప్రభాత వార్త) :**
జాతీయపోలియో టీకా కార్యక్రమం భాగంగా ఆదివారం అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలో పోలియో చుక్కలు వేయించే కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో రాకుండా తప్పక పోలియో చుక్కలు వేయించుకోవాలని వైద్యాధికారులు ప్రజలకు సూచించారు.మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎం.ఈ.పి.ఎం.ఓ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది,హెల్త్ వర్కర్స్,ఆశా వర్కర్స్,ఎస్.హెచ్.జి మహిళలు పాల్గొన్నారు. అధికారులు స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి ప్రజల్లో ఆరోగ్య అవగాహన కల్పించారు.
అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించేలా ప్రత్యేక టీమ్‌లను నియమించారు. పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములుకావాలని మున్సిపల్ కమిషనర్ పిలుపునిచ్చారు.



రంగంపేటలోని పిహెచ్‌సిని తనిఖీ చేస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

## రంగంపేట దవాఖానాలో కలెక్టర్ తనిఖీలు

కొల్చారం,అక్టోబర్ 12(ప్రభాతవార్త):
నిర్దేశిత వైద్య సేవలు సకాలంలో ప్రజలకు అందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్యాధికారులను ఆదేశించారు. కొల్చారం మండల పరిధిలోని రంగంపేటప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదివారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి రిజిస్టర్, సిబ్బంది హాజర పట్టిక , మందుల స్టాక్ రిజిస్టర్ ఆసుపత్రి పరిసరాలు పరిశీలించి వైద్యాధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధుల కేసులు, వాటికి సంబంధించిన మందులుఅన్ని అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.దవాఖానలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా? అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్ లో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించేలా అవసరమైన చర్యలు చేపట్టాల న్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఎల్లవేళలా వైద్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణకు విశేష కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైనికుల త్యాగాలు వెలకట్టలేనివి

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**
**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
దేశం కోసం సైనికులు చేసే సేవ చాల గొప్పవని...మిలిటరీలో ఉండే క్రమశిక్షన అందరికీ ఆదర్శమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని విపంచి ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన జిల్లా మాజీ సర్వీస్‌మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ ప్రజలు కడుపు నిండా తింటూ కంటి నిండా నిద్రపోతున్నారంటే సైనికులే దేశ రక్షకులు అన్నారు. ఇతర ప్రాంతాల్లో ఉద్యోగం చేస్తే పిల్లలు ఇక్కడ నాన్ లోకల్ అవుతున్నారని..ప్రభుత్వం ఈ విషయమై దృష్టి పెట్టాలన్నారు.రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు పరిష్కారం చూపుతామన్నారు. దేశ రక్షణలో అసువులు బాసిన సైనికుల కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. అసోసియేషన్‌కు ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు.కార్యక్రమంలో ఎక్స్ సర్వీస్‌మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**నంగునూర్, అక్టోబర్ 12,ప్రభాతవార్త :**
సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఈనెల 24,25వ తేదీలలో జరిగే గ్రామ పంచాయతీ కార్మికుల రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఆదివారం నంగునూర్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల మండల సమావేశం యూనియన్ అధ్యక్షులు దేవులపల్లి రాజమౌళి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర మహాసభలలో చర్చించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనసరిస్తున్నా విధానాలతో పంచాయతీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు, మల్టీ పర్పస్ విధానం రద్దుకై పిఎఫ్, ఈఎస్ఐ తదితర సౌకర్యాల కోసం ఉద్యమించడం జరుగుతుందన్నారు. సమావేశంలో యూనియన్ ప్రతినిధులు చిట్యాల కనకయ్య, బాలయ్య, కనకయ్య, శేఖర్, పరశురాములు, కిషన్,బాలరాజు,దేవులపల్లి దేవవ్వ, కళావతి, కనకలక్ష్మీ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితాలకు పోలియో చుక్కలు



పోలియో చుక్కలు వేస్తున్న మార్కెట్ కమిటి చైర్మన్ సుధాకర్‌రెడ్డి

మునిపల్లి,అక్టోబర్ 12(ప్రభాతవార్త): నిండు జీవితాలకు రెండు పోలియో చుక్కలు అని మార్కెట్ కమిటి చైర్మన్ సుధాకర్‌రెడ్డి అన్నారు.మునిపల్లిలో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసి ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు చుక్కలు చిన్నారుల జీవితాలకు వరం లాంటివని అన్నారు.ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించాలన్నారు. భారత దేశం పోలీయో రహితదేశంగా తీర్చి దిద్దే భాద్యత ప్రతి ఒక్కరిదన్నారు.

# పోలియో నిర్మూలన లక్ష్యంగా పనిచేయాలి: కలెక్టర్

**సంగారెడ్డి బ్యూరో అక్టోబర్ 12: ప్రభాతవార్త :**
ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు .ఆదివారం సంగారెడ్డి జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ కేంద్రం లో టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తో కలిసి పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. గత 30 సంవత్సరాలుగా పోలియో వ్యాధి నిర్మూలన కోసం ప్రభుత్వం ఉచితంగా పోలియో చుక్కలు వేసే కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతమైనది అన్నారు.పల్స్ పోలియో చుక్కలు వేసిన తర్వాత సుమారు 99శాతం పల్స్ పోలియో వ్యాధి నిర్మూలన జరిగిందన్నారు. జిల్లాలో అన్ని గ్రామాలు , పట్టణాలలో ప్రత్యేక పల్స్ పోలియో చుక్కలు వేసే కేంద్రాలను ఏర్పాటు చేసి జిల్లాలోని ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి రోజు ఎంపిక చేసిన కేంద్రాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అంగన్వాడి సిబ్బంది ఆశా వర్కర్లు పోలియో చుక్కలు వేస్తారు అన్నారు. తరువాత రెండు రోజులు ఇంకా ఎవరైనా మిగిలిపోయిన వారు ఉంటే ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు



పోలియో చుక్కలు వేస్తున్న జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

వేసేలా అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు ఎలాంటి ఆపోహ లకు, ఆస్కారం లేకుండా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని, పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ వైద్య ఆరోగ్యపరంగా సంగారెడ్డి పట్టణం ఎంతగానో అభివృద్ధి చెందుతుంది అన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పల్స్ పోలియో చుక్కలు, చిన్నపిల్లల వ్యాక్సినేషన్ కార్యక్రమాలను పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని తమ పిల్లలు ఆరోగ్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని నిర్మల జగ్గారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ నాగ నిర్మల , జిజిహెచ్ సూపరిటెంట్ డాక్టర్ మురళీ కృష్ణ, డాక్టర్ శశాంక్, ప్రభుత్వ వైద్యులు ,వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన నల్ల పోచమ్మ ఆలయం

**కౌడిపల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త:**
జిల్లాలలోనే రెండవ అతి పెద్ద జాతరగా పేరుగాంచిన తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో ఆది వారం నాడు భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండియే భక్తుల తాకిడి పెరుగుతుపోయింది. తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయ ఇంచార్జి ఈవో రంగరావు ఆధ్వర్యంలో ఆలయ పూజారి శివప్ప వేద మంత్రాల నడుమ అమ్మ వారికి పంచామృత అభిషేకాలు నిర్వహించి, కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత భక్తులకు దర్శనాలను కల్పించారు. భక్తులు శివ సత్తుల శిగాలు, డప్పు చప్పుల దరువుల నడుమ అమ్మవారికి బోనాలను ఊరేగింపుగా తీసుకోచ్చి ఆలయం చుట్ట ప్రదక్షణలు చేసిన తర్వాత అమ్మవారి ఎదుట బోనం నైవేద్యాలను పెట్టి, తీర్థ ప్రసాదాలను స్వీకరించి, అమ్మ ఆశీర్వాచనం పోందారు. కొంత మంది భక్తులు తమ కోరికలు తీర్చిన శ్రీ నల్ల పోచమ్మ తల్లికి ఒడి బియ్యం సమర్పించి, జంతు బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయం సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఆలయం వద్ద మహిళలకు మౌళిక సదూపాయాలైన మరుగు దొడ్లు, స్నానపు



గదులతోపాటువస్త్రాలను మార్చుకొనుటకు అనుఎ ైనగదులు, రాత్రులందు భక్తులు బస చేసేందుకు గాను కాటేజ్‌లు నిర్మాణం చేయుటకు ఆర్థిక సహాయం అందించే దాతలు స్వచ్చందంగా ముందుకు వచ్చి తమ తొచినంత విరాళాలు అందించాలని ఆలయ ఇంచార్జి ఈవో రంగ రావు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వీరితో పాటు ఆలయం జూనియర ఆసిస్టెంట్ వెంకట్ రెడ్డి, గ్రామ పెద్దలు సాయాగౌడు, శంకర్, శేఖర్, చల్ల మల్లేశం, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్పోరేటర్ పుష్ప




: సమావేశంలో మాట్లాడుతున్న కార్పోరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, అక్టోబరు 12, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రామచంద్రాపురం, శ్రీనివాస్‌నగర్ కాలనీ, సండే మార్కెట్‌ల వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కార్పోరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటి సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ఆరంభించారు. 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు విధిగా పోలియో చుక్కలు వేసి పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి సల్పాలని కార్పోరేటర్ సూచించారు.

### -22న సదర్ సమ్మేళనం-కార్పోరేటర్ పుష్ప...

రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ ప్రభుత్వ పశువుల ఆసుపత్రిలో ఆదివారం సదర్ కమిటి ఆధ్వర్యంలో కురుమ గొల్ల సంఘం సమక్షంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి కార్పోరేటర్ పుష్పనగేష్ ముఖ్య అతిథిగా హాజరై సమావేశంలో సదర్ సమ్మేళనం నిర్వహించే తేదీని ఖరారు చేశారు. ఈ నెల 22న సాయంత్రం 6 గంటల నుంచి సదర్ సమ్మేళనం జరుపుకోవాలని సమావేశం తీర్మానించినట్లు కార్పోరేటర్ పేర్కొన్నారు. సదర్ కమిటి నూతన అధ్యక్షులుగా రాగం రమేష్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సదర్ కమిటి మాజీ అధ్యక్షులు ఊరెళ్ల రాజు, గ్రామ పెద్దలు, కురుమ, గొల్ల నాయకులు పాల్గొన్నారు.

# సామాజిక సేవ కార్యక్రమాలలో వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రత్యేక గుర్తింపు

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**
**సిద్ధిపేట,ప్రభాతవార్త ప్రతినిధి:**
సంస్థ ఏదైనా సామాజిక సేవ లక్ష్యంగా నేడు సిద్దిపేటలో ఎన్నో ఆర్గనైజేషన్లు పని చేస్తున్నాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని వైశ్య భవన్‌లో ఆదివారం నిర్వహించిన వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ శోభ శ్రీ వారి ప్రాంతీయ సదస్సు, వివిధ సేవల్లో ఎంపికైన వారికిఅవార్డుల ప్రధానోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు.సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టడంలో వాసవిక్లబ్ ఇంటర్నే షనల్ సంస్థ ప్రత్యేక గుర్తింపు దక్కించు కుందన్నారు. గోసేవలో వాసవీక్లబ్ ముందున్న దన్నారు.పేదలఇళ్లలో పెళ్ళిళ్ళు జరిగితే పుస్తెమట్టెలు ఉచితంగా అందించడం మహిళల్లో ప్రతిభను చాటిచెప్పేలా కార్యక్రమాలు చేపట్టడడంతో పాటు ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి వారిని ప్రోత్సహించడం అభినందనీయ మన్నారు. మంచిగా చదివే పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడంలో క్లబ్ ఎల్లవేళాల




: సమావేశంలో మాట్లాడుతున్న హరీష్‌రావు

ముందుంటుందన్నారు. ఆర్యవైశ్యులు ఒకప్పుడు వ్యాపార రంగంలో బిజీగా ఉండేవారని నేడు సామాజికసేవలోబిజీగాఉంటున్నారని తెలిపారు. అమర్‌నాథ్, కేదారినాథ్, అయోధ్య ప్రాంతాల్లో అన్నదానాలు నిర్వహించిన చరిత్ర సిద్దిపేటకు ఉందన్నారు. మానవ సేవే మాధవ సేవ అనే స్ఫూర్తితో సామాజిక సేవలోనే వాసవీ అమ్మవారిని స్మరించుకోవడం గొప్ప విషయమన్నారు. అవార్డులు అందుకున్న వారిని ఆయన అభినందించారు. వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గంప శ్రీనివాస్, క్లబ్ ప్రతినిధులు దొంతు పాండురంగయ్య, మాంకాల నవీన్‌కుమార్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో వాసవిక్లబ్ ప్రతినిధులు శ్రీధర్, రాజేందర్, పుల్లూరి శివకుమార్, పుల్లూరి శశాంక్, అర్వపల్లి హరికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చుక్కలమందు వల్లే చనిపోయాడని తల్లితండ్రుల నిరసన



కంగ్టి, అక్టోబర్ 12 ప్రభాతవార్త ః కంగ్టి మండల పరిదిలోని బీంరా గ్రామంలో ఆదివారం నాడు పోలియో చుక్కలు వేసిన 20 నిమిషాలకే మూడు నెలల బాలుడు మృతి చెందడం జరిగిందని తల్లిదండ్రులు సరకుదొడ్డి స్వర్ణ, ఉమాకాంత్‌లు అన్నారు. వీరికి ముగ్గురు ఆడపిల్లల సంతానం ఉండగా నాలుగవ సంతానంలో బాబు పుట్టగా ఆదివారం పోలియో చుక్క వేసిన 20 నిముషాలకు సీరియస్‌గా అయ్యి వామిటింగ్ చెయ్యడంతో తండ్రి ఉమాకాంత్ హుటాహుటిగ కంగ్టి ప్రైవేటు ఆసుపత్రి నిర్మలకు తీసుకోని రావడం జరిగింది. ఆయుర్వేద డాక్టర్ శంకర్ బాబుకు చూసి మృతి చెందినట్టు తెలిపారు, సమాచారంను ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ నాగమణిని తెలియడంతో హుటాహుటిన నిర్మల ఆసుపత్రి కీ చేరుకొని ఎలా జరిగిందని తల్లితో వివరాలను సేకరించారు. డాక్టర్ నాగమణిని వివరణ కోరగా పోలియో చుక్కల మందు ద్వారా భీమ్రాకు చెందిన చిన్నారి బాలుడు మృతి చెందలేదని కంగ్టి మండల మెడికల్ ఆఫీసర్ డా. నాగమణి మీడియాతో మాట్లాడుతూ క్లారిటీ ఇచ్చారు. ఒక వ్యాక్సిన్‌లో 18 మంది పిల్లలకు చుక్కల మందు వేశారన్నారు. ఆ గ్రామంలో మొత్తం 103 మంది పిల్లలకు డ్రాప్స్ వేశారు. ఎక్కడ కూడా ఏ పిల్లలకు కూడా ఏమి జరగలేదన్నారు. డ్రాప్స్ ద్వారా ఎలాంటి హాని జరగదని స్పష్టం చేశారు. మృతి చెందిన బాలుడికి పోస్టుమార్టం నిమిత్తం ఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని చెప్పారు.

## నేడు ప్రజావాణి : జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
జిల్లా కలెక్టరేట్‌లో ఈనెల 13న ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హైమావతి ఆదివారం తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ సమయంలో రద్దు అయిన ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రస్తుతం ఎన్నికల కోడ్ లేన్నందున తిరిగి ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పోలీసులకు సవాలుగా నిలిచిన బాలలక్ష్మీ హత్య

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:హత్య జరిగి 5 నెలలు కావస్తున్నా హత్య మిస్టరీ ఇప్పటికీ వీడలేదు. ఎన్నో క్లిష్టమైన హత్యా నేరాల సంఘటనలు ఇట్టే చేదించిన పోలీసులకు ఈ హత్య కారణం బోధపడడం లేదు. హత్య మిస్టరీ చేదించడంలో పోలీసుల నిర్లక్ష్యం చేస్తున్నారన్న ఆరోపణలు, విమర్శలు సైతం జోరుగా వినిపిస్తున్నాయి.సిద్దిపేట రూరల్ సర్కిల్ పరిధిలోని చిన్నకోడూరు మండలం కమ్మర్లపల్లిలో జరిగిన హత్యా కేసు మిస్టరీ వీడక సవాలుగా నిలిచింది. కమ్మరపల్లి గ్రామానికి చెందిన గాలి బాలలక్ష్మీ(50) గ్రామంలో కిరాణాషాపు నడిపిస్తూ జీవనం సాగిస్తుంది. ఈ క్రమంలో గత మే 30న మధ్యాహ్నం ఇంటిలో నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని దుండగులు అమెపై దాడి చేసి గొంతు కోసి చంపేసి బంగారాన్ని ఎత్తుకెళ్లిన విషయం తెలిసిందే!. బాలలక్ష్మీ హత్యా సంఘటనపై చిన్నకోడూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు ప్రారంభించారు. ఈ సంఘటన మిస్టరీని చేదించడానికి పోలీసులు పలు కోణల్లో ధర్యాప్తు జరిపినా ఫలితం దక్కక నేటీకి మిస్టరీవీడలేదు. హత్య జరిగి 5 నెలలు కావస్తున్నా మిస్టరీని చేదించడంలో పోలీసులు విఫలమయ్యారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాలలక్ష్మీ హత్య కేసులో అనుమానం ఉన్న ఇరువురిని తీసుకొచ్చి సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను ఆధ్వర్యంలో విచారించిన హత్య మిస్టరీని చేదించడానికి చేసిన ప్రయత్నాలు ఫలించడం లేదని తెలిసింది. హత్య జరిగి 5 నెలలు కావస్తున్నా పోలీసులు మిస్టరీని చేధించడంలో ఎందుకు విఫలమవుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిన్నకోడూరు పోలీసులకు సవాలుగా మారిన బాలలక్ష్మీ హత్య మిస్టరీని పోలీసులు ఎప్పుడు చేధిస్తారో వేచి చూడాల్సిందే!.

## ఆర్ఆర్ 30 ఎక్స్‌టెన్షన్‌లో గుంతల పూడ్చివేత



రామచంద్రాపురం, అక్టోబరు 12, ప్రభాతవార్త: దశాబ్దాల కాలంగా అసంపూర్తిగా ఉన్న ఆర్ఆర్ 30 ఎక్స్‌టెన్షన్ రోడ్డులోని గుంతలను తెల్లాపూర్ నైబర్ హుడ్ అసోసియోషన్ (తేనా) ఆదివారం నడుం బిగించి గుంతలను పూడ్చే కార్యక్రమం నిర్వహించారు. రోడ్డుపై గుంతలు ఉండటంతో అటుగా ప్రయాణించే వామన చోదకులు తరుచూ ప్రమాదాలకు, అసౌకర్యాలకు గురవుతుండటంతో స్పందించిన తేనా బాధ్యులు గుంతలను పూడ్చేందుకు ముందుకు వచ్చారు. ఆర్ఆర్ 30 ఎక్స్‌టెన్షన్ 2015లో మంజూరు అయినా 2019లో పనులను ప్రారంభించారు. ఏలియన్స్ సర్కిల్, తెల్లాపూర్-హుడా టర్నింగ్, మేఫయిర్‌కార్నర్,బ్లూమ్‌ఫీల్డ్‌ఎక్స్‌టసీ క్రాసింగ్, గోపన్‌పల్లి-ఉస్మాన్‌నగర్ జంక్షన్‌ల వద్ద ఉన్న ప్రమాదకరమైన గుంతలను ఆయా వర్గాల స్వచ్ఛంద సేవకులు, నివాసితులు పూడ్చేశారు.

## ప్రజా పాలనకు ప్రతీకగా సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం

**-ఊడెం సారిక శ్రీనివాస్‌రెడ్డి**

గజ్వేల్, అక్టోబరు 12 (ప్రభాతవార్త):ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తూ రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి ప్రజా పాలనను కొనసాగిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఊడెం సారిక శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆదివారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రజలకు ఉచిత విద్యుత్తు, రూ.500 గ్యాస్ సిలిండర్, రెండు లక్షల రూపాయల రుణమాఫీ, పది లక్షల వరకు ఆరోగ్యశ్రీ బీమా, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మనసులు గెలుచుకుందన్నారు. , ప్రజల సమస్యలు పట్టించుకోని వారు ఇప్పుడు విమర్శలకు దిగడం హాస్యాస్పదమని బిజెపి, బిఆర్ఎస్ పార్టీలపై ఘాటుగా విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో, ముఖ్యంగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.



మాట్లాడుతున్న సిటీ సివిల్ కోర్టు జడ్జి కిరణ్మయి

## బోయిన్‌పల్లిలో మానసిక ఆరోగ్య దినోత్సవం

**కంటోన్మెంట్, అక్టోబరు 12 ప్రభాతవార్త:** మానసిక వికలాంగులకు, బుద్ధిమాంధ్యులకు తగిన ప్రోత్సాహాన్ని ఇచ్చేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని సిటీ సివిల్ కోర్టు, జిల్లా న్యాయసేవ అథారిటీ కార్యదర్శి, సీనియర్ జడ్జి కిరణ్, కిరణ్మయి అన్నారు. మానసిక ఆరోగ్య దినాన్ని పురస్కరించుకొని బోయిన్‌పల్లిలోని ఎన్ఐ ఇపిఐడీలోని మానసికవికలాంగులకు ఆరోగ్య ప్రోత్సాహాన్ని అందించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయ బృందం ప్రతినిధులు జగదాంబ, బి.సురేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజంలో భాగస్వాములవుదాం



పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్ మనోజ్‌రెడ్డి

**ముషీరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజంలో భాగస్వాములు కావాలని ముషీరాబాద్ యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కె.మనోజ్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పల్స్ పోలియో సందర్భంగా ఆయన ముషీరాబాద్ యూపీహెచ్‌సీ కేంద్రంలో ఐదు సంవత్సరాలలోపు వయసు ఉన్న చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు వయసున్న ప్రతి చిన్నారికి, తల్లి తండ్రులు పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలని, ఈ రెండు చుక్కలే పోలియో మహమ్మారిని ఎదుర్కొనే బలమైన ఆయుధాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూపీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

## సంగీతం ఒక మంచి ఔషధం

### ప్రముఖ సంగీత గురువు తాడేపల్లి సాయిప్రసాద్



తాడేపల్లి సాయిప్రసాద్‌ను సత్కరిస్తున్న నిర్వాహకులు

**ముషీరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** సంగీతం ఒక మంచి ఔషధం అని ప్రముఖ సంగీత గురువు తాడేపల్లి సాయిప్రసాద్ అన్నారు. ఆదివారం హిమాయత్‌నగర్‌లోని సగేరా మ్యూజిక్ స్టూడియోలో స్వరాలాపన ఆధ్వర్యంలో సీజన్ 12 పేరుతో సంగీత కార్యక్రమం నిర్వహించారు. దేవి నాయుడు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన గాయనీ గాయకులే కాకుండా నందిగామ, గుంటూరు, విజయవాడ, మచిలీపట్నం, మార్కాపురం, తిరుపతి, అనంతపురం ప్రాంతాల నుంచి వచ్చిన గాయనీ గాయకులు ఉత్సాహంగా పాటలు గానం చేశారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కొనసాగిన ఈ సంగీత కార్యక్రమానికి గాయకులు మార్కాపూడి ప్రసాద్ వ్యాఖ్యాతగా వ్యవహరించగా, అనంత ఘంటసాల ఆరాధనా సమితి సభ్యులు జి.వి.రామయ్య, పి.నాగరాజు, కే.సుదర్శన్‌బాబు, కే.మహీధర్, ఉమాదేవి తదితరులు తమ గానంతో ఆహుతులను అలరించారు. అనంతరం నిర్వాహకులు, గాయకులు సాయిప్రసాద్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు.

## నామినేటెడ్ సభ్యురాలికి ఘన సన్మానం



బానుక నర్మదను సన్మానిస్తున్న బస్తీ ప్రజలు

**కంటోన్మెంట్, అక్టోబరు 12 ప్రభాతవార్త :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని 6వ వార్డ్ టార్బండ్ బజార్ ప్రాతంలో కంటోన్మెంట్ బోర్డ్ నిధులు రూ.12 లక్షలతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తి చేసుకున్న సందర్భంగా బస్తీవాసులు కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మదమల్లికార్జున్‌ను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు మాట్లాడుతూ 15 ఏళ్లుగా ఉన్న సమస్యకు పరిష్కారం చూపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం బానుక నర్మద మాట్లాడుతూ సమస్య ఉంది అని తెల్పిన వెంటనే స్పందించి అన్ని విధాల సహకరిస్తూ రాబోయే రోజుల్లో మన కంటోన్మెంట్‌ను సమస్య రహిత కంటోన్మెంట్‌గా తీర్చి దిద్దడం కోసం కృషిచేస్తున్నరని, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాణాల శ్రీనివాస్‌రెడ్డి, ప్రకాష్, వినోద్, అజీజ్, నరేష్, అన్నా, విజ్జూ, జహంగీర్, అక్షయ్, లడ్డూ, రాకేష్, శివ పాల్గొన్నారు.

## నేడు బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

**యూసుఫ్‌గూడ, అక్టోబరు 12, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని ఈ నెల 13న రహమత్ నగర్ డివిజన్ ఎస్పీఆర్‌హిల్స్‌లో నిర్వహించనున్నట్లు ఎమ్మెల్సీ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ తెలిపారు. ఎస్పీఆర్ హిల్స్ గ్రౌండ్స్‌ను ఆదివారం పరిశీలించిన వారు మీడియాతో మాట్లాడుతూ 13(నేడు)న ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బూత్‌స్థాయి నాయకులతో ఈ సమావేశం జరుగుతుందని, అయిదువేల మంది హాజరవ్వనున్నట్లు తెలిపారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా కేటీఆర్, మంత్రులు హరీష్‌రావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్, పద్మారావుగౌడ్, జూబ్లీ హిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత హాజరవుతారన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న రవీందర్‌రావు, వినయ్‌భాస్కర్

# ప్రతి విద్యార్థికీ లక్ష్యం ఉండాలి : సోనియాగుప్తా




మాట్లాడుతున్న లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రతినిధి లయన్ సోనియా గుప్తా

**హైదరాబాద్, అక్టోబరు 12 ప్రభాతవార్త:** ప్రతీ విద్యార్థి తన జీవితంలో ఓ లక్ష్యం ఎంచుకుని ఆ దిశగా అడుగులు వేయాలని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రతినిధి లయన్ సోనియా గుప్తా స్పష్టం చేశారు. పద్మారావునగర్ జ్యోతి మోడల్ హైస్కూల్లో వ్యక్తిత్వ వికాస సెషన్లో ఆమె పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుతూ వారి లక్ష్యాలను ఎలా సాధించాలో గుర్తించాలన్నారు. ప్రతి ఒక్కరి జీవిత వికాసంలో వ్యక్తిత్వం ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. ఇందులో భాగంగా ఒక వ్యక్తి సంభాషించే విధానం, వివిధ పరిస్థితులకు వారు స్పందించే విధానం, అలాగే ఇతరులతో వారు సంభాషించే విధానం వంటి లక్షణాలను అవగతం చేసుకోవాలన్నారు. ఏ వృత్తి అయినా సరే సదరు వ్యక్తి పనితీరు వారు తమను తాము ఎలా ప్రవర్తిస్తారనే దానిపై ఆధారపడి ఉంటుందన్నారు. మంచి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి ఎల్లప్పుడూ చెడు వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి కంటే మంచిగా రాణిస్తాడన్నారు. విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగటానికి ప్రతీ పాఠశాలలో వ్యక్తిత్వ వికాసాన్ని బోధించడం చాలా ముఖ్యమని వివరించారు. వ్యక్తిత్వ వికాస సెషన్ల నుండి అటు విద్యార్థులు ఇటు ప్రొఫెసర్లు ఇద్దరికీ వారి జీవితంలో ప్రయోజనం చేకూరుతుందన్నారు. విజయం సాధించడానికి సెషన్లు ఎలా సహాయపడతాయన్న అంశంపై లయన్ సోనియా గుప్తా వివరించారు. వ్యక్తిత్వ వికాసం ద్వారా సమస్యలను అధిగమించడంతో పాటు ఇతరులకు సహాయపడే గుణం, ప్రతీ విషయంలో సానుకూల దృక్పథాన్ని ప్రదర్శించేందుకు మార్గం సుగమం అవుతుందన్నారు. ఒక వ్యక్తి తన ప్రవర్తనా తీరును వివిధ మార్గాల ద్వారా అభివృద్ధి చేసుకోవచ్చు, వాటిలో ముఖ్యమైనది వ్యక్తిత్వ వికాసమేనన్నారు. విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస సెషన్ల ద్వారా వారి ఎంచుకున్న లక్ష్యాలను సులభంగా చేరుకునే తత్వాన్ని పెంపొందించ కోవచ్చున్నారు. వ్యక్తిత్వ వికాసమన్నది ప్రతి పరిస్థితిలోనూ మంచిని చూడటానికి మరియు ప్రతి మేఘంలో వెండి రేఖను కనుగొనడానికి సహాయపడుతుందని వివరించారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాస సెషన్లు వ్యక్తిత్వ నైపుణ్యాలను మెరుగుపరుస్తాయని లయన్ సోనియా గుప్తా తెలిపారు. విద్యార్థులు వారి ఆలోచనలు, భావాలు, ప్రవర్తన గురించి మరింత అవగాహన పొందడానికి ఈ సెషన్లు సహాయపడతాయన్నారు. ప్రతీ విద్యార్థి తన అంతర్గత పనితీరు గురించి అవగాహన పెంచుకున్నప్పుడు, వారి వ్యక్తిత్వాన్ని మెరుగుపరిచే మార్పులను ప్రారంభించవచ్చని తెలిపారు. మెరుగైన సామాజిక నైపుణ్యాలు, సానుకూల సంబంధాలు, సమయ నిర్వహణ, ఆత్మగౌరవం అలవర్చుకునేం దుకు వ్యక్తిత్వ వికాస సెషన్లు సహాయకారిగా ఉంటాయన్నారు.



నియామక పత్రాలు అందజేస్తున్న దృశ్యం

### మాలమహానాడు మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి నియామకం

**జగద్గిరిగుట్ట, అక్టోబరు 12, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట 126 డివిజన్ పరిధిలోని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాజేష్ మన్నే వెంకటేష్‌ను మండల అధ్యక్షుడిగా, నాగూర్ విజయ్ కుమార్‌నుప్రధాన కార్యదర్శిగా ఆర్‌సిపురం, సంగారెడ్డి జిల్లాగా నియమించారు. మీ నాయకత్వం సమాజానికి ఐక్యత, సాధికారత న్యాయాన్ని తీసుకురావాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

## ఓటు ద్వారానే సమాధానం చెప్పాలి

### తెలంగాణ కమ్యూనిస్టుపార్టీ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి సుదమల్ల వెంకటస్వామి

**చిక్కడపల్లి అక్టోబరు 12 ప్రభాతవార్త:** ఓటు ద్వారానే అగ్రకులాల వారికి సమాధానం చెప్పాలని తెలంగాణ డెమోక్రటిక్ ఫ్రంట్ కన్వీనర్, తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి సుదమల్ల వెంకటస్వామి అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ డెమోక్రటిక్ ఫ్రంట్ ఆధ్వర్యంలో జూబ్లిహిల్స్ ఉపఎన్నికల పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ... రాజకీయ పార్టీలు అధికారంలోకి రావడానికి హామీలను ఇస్తు అధికారంలోకి రాగానే వాటిని విస్మరిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి 250 గజాల ఇంటి స్థలంతోపాటు ఫెన్షన్, ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడానికి ప్రధాన పార్టీలన్ని డ్రామాలు ఆడుతున్నాయని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడానికి ఐక్య ఉద్యమాలు నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇట్టి విషయం పై బీసీ మంత్రులు చొరవ తీసుకోవాలన్నారు. బహుజనులంతా ఐక్యమైనప్పుడే రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సోషలిస్టు పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు బొడ్రమోని పురుషోత్తం, తెలంగాణ బహుజన ముక్తి పార్టీ అధ్యక్షులు అంసోల్ లక్ష్మణ్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక కన్వీనర్ ప్రఫూల్ రామిరెడ్డి, రవిప్రసాద్, ముద్రబోయిన నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో దసరా మిలాప్

**చిక్కడపల్లి, అక్టోబరు 12 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో రామ్‌నగర్‌లోని ఎస్ఆర్టి కమ్యూనిటీ హాల్లో దసరా మిలాప్ కార్యక్రమం ఆదివారం జరిగింది. బిఆర్ఎస్ రాష్ట్రనేత ఎం.ఎన్.శ్రీనివాసరావు కార్పొరేటర్ రచనశ్రీ, హాజరయ్యారు. ఐక్యవేదిక మీడియా కన్వీనర్ గజ్జల సూర్యనారాయణ, కేశపురం స్వామి, గండి కృష్ణ, కన్వీనర్లు రూపుల వివేక్, చిట్టి శ్యాంసుందర్, ముషీరాబాద్ అధ్యక్షులు జివై.గిరి, గడ్డం నవీన్, ఎం భాస్కర్, గోపాల్ దాస్, నవీన్, ఎర్రోళ్ల సతీష్, హరీష్, నర్సింగరావు, గండి కృష్ణ స్వామి, గడ్డం రమేష్, హరీష్, జి.నరేష్ ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు.

## సాహితీ, కళామతల్లికి ముద్దుబిడ్డ అడవి బాపిరాజు

**చిక్కడపల్లి, అక్టోబరు 12 ప్రభాతవార్త:** బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఆదివారం దాశరథి థియేటర్‌లో కిన్నెర చిత్ర 'అడవి బాపిరాజు' లఘుచిత్ర ప్రదర్శన కార్యక్రమం జరిగింది. మద్దాళి రఘురామ్ నిర్మాతగా, రచన, దర్శకత్వం పి.వి.చలం ద్వారా రూపొందించిన ఈ ప్రదర్శనకు అద్భుత స్పందన లభించింది. వెంకటరావు, నటులు సుబ్బారావు పాల్గొన్నారు. వీటితో పాటు లక్కి, మదులిక, ప్రదర్శించారు. కార్యక్రమం అనంతరం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో మేనేజింగ్ ట్రస్టీ వినయ్‌కుమార్, గోపాల్ ప్రసంగించారు. బిడిఎల్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. అడవి బాపిరాజు బహుముఖ ప్రజ్ఞాశాలి అని, నవలా రచయిత చిత్రకాళాకారుడు స్వతంత్ర సమరయోధుడుగా సుపరిచితులుఅని వక్తలు పేర్కొన్నారు. సాహితీ, కళామతల్లికి ముద్దుబిడ్డ అడవి బాపిరాజు అని, తన ప్రతిభతో తెలుగు సాహితీ కళామతల్లి ప్రతిష్టను ప్రపంచం నలుమూలల వ్యాపింపజేసిన గొప్ప తేజోమూర్తి అని కీర్తించారు.



మాట్లాడుతున్న నవీన్‌యాదవ్

## సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నా : నవీన్‌యాదవ్

**యూసుఫ్‌గూడ, అక్టోబరు 12, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ స్పష్టం చేశారు. ఎర్రగడ్డ డివిజన్ కళ్యాణ్‌నగర్‌లోని శ్రీసాయిశ్రీనివాస అపార్ట్‌మెంట్ వద్ద జరిగిన మీటింగ్‌లో పాల్గొన్న ఆయన కాలనీ వాసులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను తీర్చేందుకు ఎప్పుడు ముందుంటుందని చెప్పారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తెలంగాణ డైరీ కార్పొరేషన్ చైర్మన్ అమిత్‌రెడ్డి మాట్లాడుతూ నవీన్‌యాదవ్‌ను నియోజకవర్గం ప్రజలు గుండెల్లో పెట్టుకుంటున్నారని, ప్రతి పాదయాత్రలో ఇది ప్రజల నుంచి స్పష్టంగా కనిపిస్తుందన్నారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో ఆర్య వైశ్య సంఘం

### ఇసామియాబజార్ అధ్యక్షుడు కల్వకుంట్ల శ్రీనివాస్‌గుప్త



టిటిడి ఆలయంలో స్వామివారి కళ్యాణం నిర్వహించిన ఆర్యవైశ్యులు

**హైదరాబాద్, అక్టోబరు 12 ప్రభాతవార్త:** ఇసామియాబజార్‌లోని ఆర్యవైశ్య సంఘం ఆదివారం హిమాయత్‌నగర్‌లోని టిటిడి ఆలయంలో స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహించింది. ఇసామియాబజార్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కల్వకుంట్ల శ్రీనివాస్‌గుప్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కళ్యాణానికి ఆదిమూలపు బాలకృష్ణ ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు కొమరిశెట్టి అనిల్‌కుమార్, గాజుల మహేష్‌గుప్త, నితీష్, జి.మురళికృష్ణ, విక్రం తదితరులు పాల్గొన్నారు. సామాజిక సేవలోనే నిజమైన సంతృప్తి ఉంటుందని ఆర్యవైశ్య సంఘం ఇసామియాబజార్ అధ్యక్షుడు కల్వకుంట్ల శ్రీనివాస్‌గుప్త ఈ సందర్భంగా అన్నారు. అధ్యాత్మిక సేవలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు.

## రామాయణం, సుందరకాండం సప్తపదుల సంపుటి ఆవిష్కరణ

**చిక్కడపల్లి అక్టోబరు 12 ప్రభాతవార్త:** మహిత సాహితి శ్రీత్యాగరాయ గాన సభ సంయుక్త అధ్వర్యంలో సత్యవతి దినవహి రచించిన సంక్షిప్త రామాయణం, సుందరాకాండం సప్తపదుల సంపుటి ఆవిష్కరణ ఆదివారం చిక్కడపల్లి శ్రీత్యాగరాయ గానసభలోని గుండవరపు హనుమంతరావు వేదికలో జరిగింది. సప్తపది సృజనకర్త సుధామ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ కథా, రచయిత విమర్శకులు, కవి విహారి ఆవిష్కరించి సాహిత్య విలువల గురించి చక్కని విషయాలు ప్రస్తావించారు. సుందరీ నాగమణి పుస్తకాన్ని జన రంజకంగా సమీక్షించారు. రచయిత్రి తన సాహితీ ప్రస్థానాన్ని క్లుప్తంగా వివరించారు. మహితసాహితి అధ్యక్షురాలు శ్రీపాద స్వాతి, కార్యదర్శి శిష్టా మాధవి కార్యక్రమాన్ని నిర్వహించారు. అధక్ష యులు సప్త పదుల ఉద్భవం గురించి వేగంగా విస్తరిస్తూ పుస్తకాలు పుస్తకాలుగా వ్యాప్తి చెందడం గురించి చెప్పారు. ఈకార్యక్రమం మాధవి వందన సమర్పణతో ముగిసింది.

## ఫుట్‌పాత్‌పై నివసించేవారికి ఆహారం పంపిణీ

**ముషీరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** ఫుట్‌పాత్‌పై జీవిస్తున్న నిరాశ్రయులకు శాశ్వత ఆశ్రమం కల్పించాలని స్కైఫౌండేషన్ అధ్యక్షుడు వై. సంజీవ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్కైఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫుట్‌పాత్‌పై నివసించే వారికి ఆహారం అందించారు. ఈ సందర్భంగా సంజీవ కుమార్ మాట్లాడుతూ కుటీర పరిశ్రమలు, స్వయం ఉపాధి పథకాలు అమలు చేస్తే నిరాశ్రయులు లేని రాష్ట్రం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు ఓ.పావని, సభ్యులు రేవంత్, శుభం, రణధీర్‌గౌడ్, కుషాల్ తదితరులు పాల్గొన్నారు.

# నాటక సమితి సాంస్కృతిక రంగ కృషి అపూర్వమైంది

### -రాష్ట్ర ఖజానా, లెక్కల శాఖ ఉపసంచాలకురాలు వసుంధర




సునాద వినోదిని పేరుతో ఒక ఆత్మీయ సమ్మేళనం నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి అక్టోబరు 12 ప్రభాతవార్త:** 1961 నుంచీ ఆరున్నర దశాబ్దాలకు పైగా, జాతీయ స్థాయిలో శాస్త్రీయ సంగీత నృత్య పోటీలను నిర్వహిస్తూ, యువ కళాకారులను ప్రోత్సహిస్తున్న నవ్య నాటక సమితి సాంస్కృతిక రంగ కృషి అపూర్వమైనదని రాష్ట్ర ఖజానా, లెక్కల శాఖ ఉపసంచాలకురాలు జి.వసుంధర అన్నారు. ఆదివారం చిక్కడపల్లిలో నవ్య నాటక సమితి వారు అఖిల భారత సంగీత నృత్య పోటీల స్వర్ణోత్సవ సందర్భంగా సునాద వినోదిని పేరుతో ఒక ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. గత సంవత్సరాలలో ఈ పోటీలలో బహుమతులు గెల్చుకున్న 50 మంది సంగీత, నృత్య రంగ ప్రముఖులను ఒక వేదికపైకి చేర్చి అందరినీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి జి. వసుంధర ముఖ్య అతిధిగా హాజరై, గౌరవ అతిధులుగా కార్యక్రమములో పాల్గొన్న ప్రముఖులు తాడేపల్లి శ్రీనివాస్, రజిత్ కుమార్ అకులతో కలిసి సంగీత నృత్య కళాకారులను సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. సత్కారాలందుకున్న సంగీత నృత్య రంగాల ప్రముఖులు బ్రహ్మశ్రీ తాడేపల్లి లోకనాధ శర్మ, నెమలికంటి సువర్ణలత, జి. ప్రకాష్, జొన్నల గడ్డ అనురాధ, పాండురంగ్ ముతాలిక్, కల్పనా కిషోర్, గీతాగణేశన్, ఎం.శ్రీనివాస్, సంజయ్ కుమార్ జోషి తడితరులు నవ్యనాటక సమితి సంస్థాతో తమకున్న అనుభవాన్ని పంచుకున్నారు. నవ్య పోటీల ప్రయోజనాలను వివరించారు. నవ్యనాటక సమితి సంస్థ ప్రముఖులు నిష్టల సుధామాల, డా. ఇందిరా హేమ, మధుమతి కులకర్ణి లు కార్యక్రమాన్ని ఆద్యంతమూ ఆసక్తికరంగా, చక్కగా నిర్వహించారు. సమితి అధ్యక్షులు వేమరాజు విజయ కుమార్ స్వాగతం పలికారు. జంటనగరాల ప్రముఖ కళాకారులు ఈ కార్యక్రమములో పాల్గొని, సభకు నిండుదనాన్ని తెచ్చారు.



మాట్లాడుతున్న కట్టెల శ్రీనివాస్‌యాదవ్

## జూబ్లీహిల్స్‌ఎన్నికల్లో నవీన్‌యాదవ్‌కు మద్దతు

### కట్టెల శ్రీనివాస్ యాదవ్

**అడ్డగుట్ట, అక్టోబరు 12 ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు మద్దతు తెల్పడంతోపాటు భారీ మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర యాదవ సేన చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు కట్టెల శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. ఆదివారం సికింద్రాబాద్‌లో ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో గెలిచే వ్యక్తికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఏఐ సీసీ ఇంచార్జి ఖర్గే, పీసీసీ మహేష్ కుమార్ గౌడ్‌లు కాంగ్రెస్ టికెట్ ఇచ్చారని తెలిపారు. బిసి వర్గానికి చెందిన యాదవ బిడ్డను గెలిపించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో 15 వేల యాదవుల ఓట్లు ఉన్నాయన్నారు యాదవ బిడ్డకు టికెట్ ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సేన నాయకులు పెండెం శ్రీనివాస్ యాదవ్ కిషన్ యాదవ్ మెరుగు శ్రీనివాస్ యాదవ్ మేకల శంకర్ యాదవ్ నీలం శ్రీనివాస్ యాదవ్ శ్రీధర్ యాదవ్ ఆంజనేయులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 14న జెబిఎస్‌లో కార్గోపార్శిల్ వస్తువుల వేలం

**కంటోన్మెంట్, అక్టోబరు 12 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ జూబ్లీ బస్‌స్టేషన్‌లోని కార్గో పార్శిల్‌లో గత డిసెంబర్ నుంచి 2025 జూలై వరకు వచ్చిన వస్తువులను కస్టమర్స్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించినా వారి వస్తువులను తీసుకెళ్లకపోవడంతో ఆ వస్తువుల విలువ 50 శాతం పై వేలం వేస్తున్నామని ఆర్టీసి గ్రేటర్ హైదరాబాద్ జోన్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ (లాజిస్టిక్స్) ఇషాక్ బిన్ మహ్మద్ తెలిపారు. ఆ వస్తువులపై ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు మధ్యాహ్నం1 గంట నుంచి 5 గంటల వరకు జెబిఎస్‌లోని ఫ్లాట్ ఫారం నెం 14 కార్గో కౌంటర్ వద్ద వేలం వేయనున్నట్లు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలి

**సికింద్రాబాద్, అక్టోబరు 12 ప్రభాతవార్త :** స్పందన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో లైఫ్ స్ప్రింగ్ మెటర్నటి హాస్పిటల్ చిలకలగూడ సౌజన్యంతో వారాసిగూడ గంగపుత్ర సొసైటీ భవనంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ప్రత్యేకించి మహిళల కోసం ఈ క్యాంపు నిర్వహించడంతో 150 మంది మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉచితంగా వైద్య సేవలు పొందారు. ఈ కార్యక్రమంలో బిపి షుగర్ బ్లడ్ టెస్ట్‌లతో పాటు గైనిక్ సమస్యలపై ట్రీట్మెంట్ వైద్య చికిత్సలు అందజేశారు. అవసరమైన మందుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్పందన స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు డాక్టర్ దేశబోయిన రఘు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహిస్తామని, ఇందులో ప్రత్యేకించి పేద మహిళలు లబ్ధి పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో దామిన సదానంద, వంగల సుధాకర్, జిజుల సునీల్, చల్లూరి సంజీవ్, అంబటి రమేష్, ముద్రగడ శివ, కర్మకొండ విశాల్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందజేత

**జగద్గిరిగుట్ట, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** రెండు సంవత్సరాల క్రితం జగద్గిరిగుట్ట డివిజన్ రాజీవ్ గృహకల్పలో నివాసం ఉండే వడ్డే చంద్రశేఖర్ తండ్రి వడ్డే నర్సింహులు, రాజీవ్ గృహకల్పలో కరెంట్ పనిచేస్తుంటుండగా ఇనుప నిచ్చెనకు 11 కె.వి లైన్ తగిలి కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా కల్పిస్తూ బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన 5 లక్షల రూపాయల నష్ట పరిహార చెక్కును ఆదివారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, నాయకులు వేమా రెడ్డి, ఈ.వెంకటేష్, మహంకాళి తదితరులు పాల్గొన్నారు.

## నటీమణి అన్నపూర్ణకు అక్కినేని పురస్కార ప్రదానం

**చిక్కడపల్లి అక్టోబరు 12 ప్రభాతవార్త:** అభినందన సాంస్కృతిక, సామాజిక, సేవా సంస్థ ఆధ్వర్యంలో సుప్రసిద్ధ సినీనటులు డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని 'అభినందన' అక్కినేని పురస్కారం'ను సినిమాలకే అమ్మగా పేరుపొందిన ప్రముఖ నటీమణి అన్నపూర్ణకు ప్రదానం చేయబోతున్నట్లు నిర్వాహక సంస్థ స్థాపక కార్యదర్శి డాక్టర్ ఇ.భవాని వివరించారు. పద్నాల్గవ తేదీన చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో ఎపి అధికార భాషా సంఘం పూర్వ అధ్యక్షుడు పి.విజయబాబు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆధ్యాత్మిక గాయనీ, పద్మశ్రీ అవార్డుగ్రహీత డాక్టర్ శోభరాజు చేతులమీదుగా పురస్కారాన్ని అందించడం జరుగుతుందని, కార్యక్రమంలో సుప్రసిద్ధ ఆధ్యాత్మిక రచయిత్రి డాక్టర్ కె.వి.కృష్ణకుమారి, జివిఎన్.రాజు, సుంగమం సంజయ్‌కిషోర్ తదితరులు పాల్గొంటారన్నారు. అక్కినేని నటించిన చిత్రాలకు సంబంధించిన క్లిప్పింగ్స్ ప్రదర్శన ఉంటుందని, ఏఎన్నార్ నటించిన చిత్రాల నుంచి గీతాలను నండూరి లక్ష్మణ్‌రావు, శివదన గానం చేస్తారన్నారు. రాధికా శ్రీనివాస్ శిష్యబృందం ఆధ్వరనయంలో కూచిపూడి నృత్య ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు వివరించారు.

## పొన్నం ప్రభాకర్ రాజీనామా చేయాలి

### ఆమ్ ఆద్మీ పార్టీ మహిళా విభాగం డిమాండ్

**చిక్కడపల్లి, అక్టోబరు 12 ప్రభాతవార్త:** ఆర్టీసీ బస్సు చార్జీలు పెంచి సామాన్యులను దోచుకుంటున్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాజీనామా చేయాలనీ డిమాండ్ చేస్తూ ఆదివారం ఆమ్ ఆద్మీ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర నేతలు జిల్లోజు హేమ సుదర్శన్, రమ్యగౌడ్, జి. సునీత డిమాండ్ చేసారు. పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్, ఆర్టీసీ ఎక్స్ రోడ్స్, బస్సు భవన్‌వద్ద ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా హేమసుదర్శన్ మాట్లాడుతూ ఢిల్లీ ఆమ్ ఆద్మీ పార్టీ పాలనలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి ఏనాడూ బస్సు చార్జీలు పెంచలేదన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి, పురుష ప్రయాణికుల దగ్గర రెట్టింపు బస్సు చార్జీలు వసూలు చేయడం దుర్మార్గమన్నారు. తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పందించి పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ లేని పక్షంలో పోరాటాలు తీవ్రతరం చేస్తామని హేమ హెచ్చరించారు. కార్యక్రమంలో ఆప్ నేతలు ఎండి. ఫైసల్. అజీమ్ బేగ్, ఎహసాన్ అబ్బాస్ పాల్గొన్నారు. అనంతరం ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఈవి మునిశేఖర్‌కు బస్సు చార్జీలను తగ్గించాలని వినతిపత్రం అందజేశారు.

## శరణం గచ్ఛామి నాటక ప్రదర్శన

**చిక్కడపల్లి, అక్టోబరు 12 ప్రభాతవార్త:** చిక్కడపల్లి త్యాగరాయ గానసభ ప్రధానవేదికపై ఆదివారం పీపుల్స్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్వహణలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారిచే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవితచరిత్ర సంఘం శరణం గచ్ఛామి పేరిట నాటక ప్రదర్శన జరిగింది. దేవేంద్ర రచించగా, జగ్గరాజు దర్శకత్వం ప్రదర్శించారు. అంబేద్కర్ చిన్న నాడు ఎదుర్కొన్న వివక్షత మహారాజు సహకారంతో లండన్ అమెరికాలో ఉన్నత విద్య చదివినా తప్పనీ అంటరానితనం, మహమ్మారితో ఉద్యమించిన నేపథ్యం ఆసక్తిగా ప్రతి దృశ్యం లో ఆవిష్కరించారు. స్వాతంత్ర పోరాటం లో సందర్భంలో హిందువులను కులాల వారీ గా విడగొట్ట రాదు అని గాంధీజీ ఆశయం అయితే అంబేద్కర్ వివక్షత అనుభవిస్తున్నవారికి ప్రత్యేక హక్కులు ఇవ్వాలని కోరటం, వారిరురు మధ్య విభేదాలు. స్వాతంత్ర వచ్చిన తరువాత అంబేద్కర్ ప్రస్తుత దేశపరిస్థితులు వివరిస్తూ మహిళలకి హక్కులు కల్పించాలని మైనారిటీ వర్గాల ప్రజలు ప్రస్తుత పాలనలో అనుభవిస్తున్న బాధలు వంటి అంశాలను అద్భుతంగా ప్రదర్శించారు. విశ్రాంత సివిల్ సర్వీస్ అధికారి అర్జునరావు మాట్లాడుతూ కె కె రాజా మంచి నాటకాన్ని ప్రజల మధ్యకు తీసుకు వెళుతున్నారని అభిందించారు. మరొక సివిల్ సర్వీస్ విశ్రాంత ఉన్నత అధికారి జె డి శీలం మాట్లాడుతూ వెనుక బడిన యువత చదువు కొన్నా బానిస మనస్తత్వం తో ఉంటున్నారని, అంబేద్కర్‌కు జై కొట్టటం కాకుండా ఆయన త్యాగాలు ఆదర్శం గా తీసుకోవాలన్నారు. కె కె రాజా పర్యవేక్షణ లో జరిగిన కార్యక్రమ లో విశ్రాంత ఉన్నత అధికారులు మహీంద్ర ,అర్ సుబ్బారావు, పి ఎస్ ఎన్ మూర్తి, వాణిజ్య పన్నుల శాఖ ఉన్నత అధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్ అభివృద్ధి పరిరక్షణకు ఐక్య కార్యాచరణ

### విద్యాసంస్థల తరలింపు నిర్ణయంపై సమిష్టిగా ప్రతిఘటన

**కొడంగల్, అక్టోబరు 12, ప్రభాతవార్త :** కొడంగల్ నుంచి విద్యాసంస్థలను ఇతర ప్రాంతాలకు తరలిస్తే సహించేది లేదని కొడంగల్ అభివృద్ధి పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ కొత్రికె లక్ష్మీనారాయణ గుప్త, కోకన్వీనర్‌లు గంటి సురేష్‌కుమార్, ఎర్రన్‌పల్లి శ్రీనివాస్,ఎస్‌ఎం.గౌసన్, నవాజ్, రమేష్‌బాబు, నవాజ్, వెంకట్‌రాంరెడ్డి, అనిల్‌కుమార్, అరుణ్‌కుమార్, నిఖిల్, అమీద్, పవన్‌లాహోటీ, ఆరీఫ్, శాంత్‌కుమార్‌లు అన్నారు. ఆదివారం స్థానిక రెడ్డిబసిరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలను తరలించవద్దని వివిధ రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన, వ్యాపారస్థులతో ఎర్రన్‌పల్లి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన రౌండ్‌టబుల్ సమావేశంలో కొడంగల్ అభివృద్ధి పరిరక్షణ ఐక్య కార్యచరణ




మాట్లాడుతున్న కమిటీ సభ్యులు

కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొడంగల్‌లో ఏర్పాటు చేయనున్న మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలాల పాఠశాలలను లగచర్లకు తరలించవద్దని, కొడంగల్ ప్రాంతానికి తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని అన్నారు. అప్పాయిపల్లిలో నిర్మించ తలపెట్టిన మెడికల్ కళాశాలను, పాతకొడంగల్‌లో నిర్మించ తలపెట్టిన సమీకృత గురుకులాలను లగచర్లకు ఎందుకు తరలిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. మెడికల్ కళాశాల నిర్మానానికి భూ సేకరణ చేసి పరిహారం అందించి సంవత్సరం నుండి మెడికల్ కళాశాల నిర్మిస్థామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.

## సమాజ హితమే లక్ష్యం కావాలి : ఎంపి ఈటల

**మేడిపల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** గత 25 సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందిస్తున్న ఆదర్శయూత్ అందరికి ఆదర్శంగా నిలుస్తోందని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మేడ్చల్ జిల్లా పీర్జాదీగూడ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ వినాయకనగర్‌లోని ఆదర్శయూత్ అసోసియేషన్ 25వ వార్షికోత్సవం (రజతోత్సవం) ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్యలు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా నిర్వహించిన అలాయ్ బలాయ్ ఆత్మీయ పలకరింపులతో ధూంధాం సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. బోనాలు, బతుకమ్మలతో పాటు పోరాజుల విన్యాసాలు అందరిని అలరించాయి.




**మేడ్చల్ డిసిసి పదవిపై ఉత్కంఠ**

**గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం**

**ఈసారి బలమైన నాయకత్వం కోసం పరిశీలకుల అన్వేషణ**

**స్థానిక శ్రేణుల నుంచి ముమ్మరంగా అభిప్రాయ సేకరణ**

**ఏడాదిగా హర్షవర్ధన్ రెడ్డి చేతిలో సారథ్య బాధ్యతలు**

**బలమైన బిసి నేతకు అప్పగించాలని యోచన**

**రేసులో ప్రభాకర్ గౌడ్, శ్రీశైలం గౌడ్**

**హరివర్ధన్ రెడ్డిని కొనసాగింపుపై సందిగ్ధం**

**మేడ్చల్, అక్టోబరు 12. ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా కాంగ్రెస్‌లో స్థానిక నాయకత్వం బలోపేతానికి పార్టీ అధిష్టానం సీరియస్‌గా దృష్టిపెట్టింది. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో కాంగ్రెస్ చతికిలపడిపోవడంతో ఈసారి పూర్తి స్థాయిలో పట్టు సాధించాలంటే పార్టీ నాయకత్వం పటిష్టంగా ఉండాలని భావించింది. ఇందులో భాగంగా డిసిసిని పునర్వవస్థీకరించటానికి వ్యూహరచన చేస్తోంది. మేడ్చల్ జిల్లా రాజకీయంగా ప్రాధాన్యమైన ప్రాంతం కావడంతో, కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు ఇక్కడి ఫలితాలపైనే ఆధారపడి ఉంటుందని రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. పార్టీ చైతన్యం తగ్గిపోవడానికి ముఖ్య కారణం బలమైన స్థానిక నాయకత్వం లేకపోవడమేనని అధిష్టానం గుర్తించింది. అందుకే ఇప్పుడు పార్టీ పునరుజ్జీవంపై దృష్టిపెట్టింది.

**హరివర్ధన్‌కే మళ్లీ ఛాన్స్ ఇస్తారా?**

ప్రస్తుతం పార్టీకి జిల్లా అధ్యక్షుడుగా హరివర్ధన్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. ఆయన జిల్లా కాంగ్రెస్‌లోని సీనియర్ నాయ కులలో ఒకరు. గతంలో

**జవసత్వాలు తెచ్చేదెవరు?**

గత ఎన్నికల్లో మేడ్చల్ జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలుచుకోలేదు. మేడ్చల్ నుంచి మల్లారెడ్డి, మల్కాజిగిరి నుంచి మర్రి రాజశేఖర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నుంచి కేపీ వివేకానంద్ గౌడ్, కూకట్‌పల్లి నుంచి ఎం.కృష్ణారావు, ఉప్పల్ నుంచి బండారు లక్ష్మారెడ్డి బీఆర్‌ఎస్ తరపున గెలిచారు. ఈ ఫలితాలతో కాంగ్రెస్ జిల్లా స్థాయిలో బలహీనంగా మారడంతో, పార్టీని తిరిగి బలపర్చడం ఇప్పుడు అనివార్యమైంది.

**బిసికే సారథ్యం**

ఈ నేపథ్యంలో జిల్లా నాయకత్వ మార్పుపై పార్టీలో స్థానికంగా ఉత్కంఠ రేపుతోంది. కొత్త ఉత్సాహం తెచ్చేలా బీసీ వర్గానికి ప్రాధాన్యం ఇవ్వాలని అధిష్టానం నిర్ణయించ దంతో, అధ్యక్ష పదవిపై బీసీ నాయకులు పోటీపడుతున్నారు.



అభిప్రాయసేకరణ కోసం నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జాతీయ కాంగ్రెస్ నాయకురాలు అంజలీ నింబాల్కర్, నేతలు


దేవేందర్‌గౌడ్‌పై మేడ్చల్ నుంచి కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేశారు. అనంతరం పరిగి నియోజక వర్గం నుంచి బీఆర్‌ఎస్ తరపున కూడా పోటీ చేశారు. తిరిగి కాంగ్రెస్‌లో చేరి .. గత అసెం బ్లీ ఎన్నికల్లో మేడ్చల్ నుంచి టికెట్ ఆశిం చారు. ఫలించకపోవడంతో అలకపూనిన హరివర్ధన్‌ను అధిష్టానం బుజ్జగించి మేడ్చల్ జిల్లా అధ్యక్ష పదవి కట్టబెట్టింది.

**రేసులో మరో ఇద్దరు**

ఈ రేసులో ముఖ్యంగా నక్క ప్రభాకర్ గౌడ్, కూన శ్రీశైలం గౌడ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ప్రభాకర్ గౌడ్ 1989లో శామీర్‌పేట్ వార్డ్ మెంబర్‌గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, సర్పంచ్‌గా, జడ్పీటీసీగా, టిడిపి తరపున సేవలందించారు. ఆయనకు ఉన్న సుదీర్ఘ రాజకీయ అనుభవం, క్రమశిక్షణ, స్థానిక స్థాయిలో పని చేసిన శక్తి కారణంగా ఆ నాటి నుంచే జిల్లాలో విశేషమైన గుర్తింపు ఏర్పడింది. ఆయనకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితో పాటు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుతో కూడా సుదీర్ఘ సన్నిహిత సంబంధం ఉంది. టిడిపి కాలం నుంచే ఈ ముగ్గురి మధ్య రాజకీయ అనుబంధం కొనసాగింది. రేవంత్ రెడ్డి జెడ్పీటీసీగా ఉన్న సమయంలో ప్రభాకర్ కూడా అప్పటి

## సమర్ధులకే పార్టీ పగ్గాలు

### డిసిసి అధ్యక్షుడి ఎంపికపై షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టీకరణ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, అక్టోబరు 12, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నూతన డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియలో భాగంగా స్టేషన్ ఘనపూర్‌లో నిర్వహించిన అభిప్రాయసేకరణ కార్యక్రమంలో ఏఐసీసీ అబ్జర్వర్ శ్రీ దేబాసిస్ పట్నాయక్, పీసీసీ అబ్జర్వర్ షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. డీసీసీ అధ్యక్షుడి ఎంపిక ప్రజాస్వామ్య బద్ధంగా, అందరి అభిప్రాయం మేరకు జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న డీసీసీ ఎంపికలో ప్రక్రియలో అన్ని వర్గాలకు సముచిత స్థానం దక్కుతుంది అన్నారు. పార్టీ శ్రేయస్సు కోసం పని చేసే వ్యక్తికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కోఆర్డినేటర్లు ఎండి.అవేజ్, శ్రీకాంత్ యాదవ్, డీసీసీ అధ్యక్షులు, మాజి శాసనసభ్యులు శ్రీ కొమ్మూరి ప్రతాపరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ లు,డైరెక్టర్లు మండల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు వ్యతిరేక పవనాలే

### జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో సబితా ఇంద్రారెడ్డి

**షాద్‌నగర్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలలో ఉన్న వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తోందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, అన్నారు. జూబ్లీహిల్స్‌లో జరగనున్న ఉప ఎన్నికలలో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు కోసం జూబ్లీహిల్స్‌లోని ఎల్లారెడ్డి గూడా కాలనీలలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డితోపాటు ఆమె ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉప ఎన్నికలలో బీఆర్‌ఎస్‌కు విశేష స్పందన వస్తోందని, కాంగ్రెస్ పాలనపై ప్రజలు



ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్సీ

విసిగి పోయారని పేర్కొన్నారు. ఈ ప్రచారంలో మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'సుప్రీం'పైనే ఆశలన్నీ

**ఉన్నత న్యాయస్థానానికి బిసి పంచాయితీ**

**రిజర్వేషన్లపై సర్కార్ నిర్ణయంతో కాంగ్రెస్ నేతల్లో చిగురిస్తున్న ఆశలు**

**ఎమ్మెల్యేల మెడకు చుట్టుకుంటున్న స్థానిక సమస్యల బాధ్యత**

**తలనొప్పిగా మారిన పరిష్కార చర్యలు**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** బిసి రిజర్వేషన్ల అంశమై సుప్రీంకోర్టుకు వెళ్లే దిశగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి నట్లు ప్రచారం జరుగుతుండటంతో జిల్లాలోని కాంగ్రెస్ శ్రేణుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని జీవో 9కి వ్యతిరేకంగా ఇటీవల హైకోర్టు స్టే ఇచ్చిన విషయం తెలిసిందే. దాంతో ఎన్నికల ప్రక్రి యకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. రిజర్వేషన్లను 50 శాతం పరిమితికి మించకుండా ఎన్నికలు జరుపవచ్చని హైకోర్టు సూచనలు కూడా చేసింది. అయితే, 50 శాతానికి పైగా ఇచ్చిన రిజర్వేషన్లను జ సీట్లుగా పరిగణించాలని ఎన్నికల కమిషన్‌కు సూచించింది. ప్రభుత్వం త్వరలో సుప్రీంకోర్టును ఆశ్రయించి న్యాయం కోరనున్నట్లు అధికారవర్గాల సమాచారం.

సోమవారం స్పెషల్ లీవ్ పిటిషన్ లేదా అత్యవసర విచారణ కింద పిటిషన్ దాఖలు చేయనున్నదని న్యాయనిపుణులు అంటున్నారు. స్థానిక సంస్థలలో జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామపంచాయతీ, మున్సిపల్ పాలకవర్గాల పదవికాలాలు ముగిసి నెలలు గడిచిపోయాయి. ప్రజాప్రతినిధులు లేనందున స్థానిక సమస్యల పరిష్కార బాధ్యతలు ఎమ్మెల్యేల, ఎంపీల, మంత్రుల మెడకు చుట్టుకున్నాయి. ప్రజాసమస్యల పరిష్కారం అనునిత్యం తలనొప్పిగా మారింది.



రంగారెడ్డి జిల్లా కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న హెల్త్ డైరెక్టర్ రవీంద్ర నాయక్

**రంగారెడ్డి అర్బన్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైందని జిల్లా వైద్య,ఆరోగ్య అధికారి లలీత దేవి అన్నారు. హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్‌తో కలిసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల చిన్నారులకు 4,20,911 మంది లక్ష్యంగా సాగిన కార్యక్రమం మొదటి రోజు 3,16,282 చిన్నరులకు పోలియో చుక్కలు వేసినట్లు ఆమె తెలిపారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాలలో 42 కేంద్రాలు, గ్రామీణ ప్రాంతంలో 1,129 పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేసి లక్ష్యాన్ని విజయవంతంగా చేరినట్లు తెలిపారు. 150 మంది రూట్ సూపర్వైజర్లు 6204 మంది బూత్ టీంలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెట్రో స్టేషన్, బస్ స్టేషన్‌లో చిన్నారులకు పల్స్ పోలియో

## పల్స్ పోలియో విజయవంతం

చుక్కలు వేశామన్నారు. మరో రెండు రోజులపాటు మిగిలిన చిన్నారులకు ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేసి పోలియో లేని సమాజాన్ని నిర్మించాలన్న లక్ష్యంతో ముందుకు పోతామన్నారు.

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 12, ప్రభాతవార్త :** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమం జరిగింది. ఆదివారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు గ్రామాల్లో, పట్టణాల్లో, వార్డులో ఏర్పాటు చేసిన పల్స్‌పోలియో కేంద్రాల వద్ద ఐదేళ్లలోపు పిల్లలకు చుక్కలు వేశారు. పల్స్‌పోలియో (సబ్‌నేషనల్ పల్స్‌పోలియో) కార్యక్రమాన్ని తూంకుంట మున్సిపాల్టీలో మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ పాల్గొని పిల్లలకు చుక్కలు వేసి ప్రారంభించారు. ఐదేళ్లలోపు పిల్లలందరికి పల్స్‌పోలియో చుక్కలు వేయించాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. దీనిలో శామీర్‌పేట ఉమ్మడి మండల మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్ పాల్గొన్నారు. జిల్లాలోని ఉప్పల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి పాల్గొని పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి ఐదేళ్లలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసి పోలియో వ్యాధి నివారణకు కృషి చేయాలని ప్రజలకు ఆయన సూచించారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.ఉమాగౌరి మల్లాపూర్ పట్టణ ప్రాథమిక



తూంకుంట మున్సిపాల్టీలో పల్స్‌పోలియో చుక్కలు వేస్తున్న మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్

ఆరోగ్యకేంద్రంలో పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగ సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని పల్స్‌పోలియో చుక్కలు వేసి కార్యక్రమాలను ప్రారంభించారని డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సి.ఉమాగౌరి పేర్కొన్నారు. జిల్లాలో 1,125 పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసి జిల్లాలో ఉన్న ఐదేళ్లలోపు పిల్లలు 5లక్షల 24వేల973మంది పిల్లలు ఉన్నట్లు, పోలియో చుక్కలు వేయటం జరుగు తుందని, మిగిలిన వారికి ఈ నెల 13నుంచి 15వ తేదీ వరకు ఇంటింటా సిబ్బంది పర్యటించి పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేయనున్నట్లు ఆమె తెలి పారు. జిల్లా వ్యాప్తంగా పల్స్‌పోలియో కార్యక్రమాన్ని 100శాతం పూర్తి చేస్తా మన్నారు. 31మొబైల్ టీమ్స్, 31ట్రాన్సిస్ట్ టీమ్స్ ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. హైరిస్క్ ఉన్న ప్రాంతాల్లో మొబైల్ టీమ్స్ వెళ్లి పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేయటానికి చర్యలు తీసుకున్నామన్నారు.

## వ్యాగనార్, మోటార్ బైక్ ఢీ

### ఇద్దరికి తీవ్రగాయాలు, ఆసుపత్రికి తరలింపు

**పెద్దేముల్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** వ్యాగన్‌ఆర్, మోటార్ బైక్ ఢీ కొని ఇద్దరికి తీవ్రగాయాలైన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం..తాండూరు నుంచి తొరుమామిడి వైపు వెళుతున్న వ్యాగన్‌ఆర్, తట్టెపల్లి నుంచి తాండూరు వైపు వస్తున్న మోటార్ బైక్ పెద్దేముల్ మండలం హన్మాపూర్ గేటు సమీపంలో ఢీ కొన్నాయి. దీంతో మోటారు బైక్‌పై ఉన్న తట్టెపల్లి గ్రామానికి చెందిన చిన్నరాములు, షాపూరం రాముకు వారిద్దరికి కుడి కాళ్ళకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు వారిద్దరిని తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఇట్టి విషయంపై పెద్దేముల్ ఎస్ఐ వేణుకుమార్‌ను వివరణ కోరగా సాయంత్రం వరకు పిర్యాదు రాలేదని తెలిపారు.





## ఎవరో చేస్తారని ఎదురు చూడక..

**స్వచ్ఛందంగా రహదారికి మరమ్మతులు**

**సొంత ఖర్చుతో మట్టి తెప్పించి గుంతలు పూడ్చివేత**

**కాంగ్రెస్ యువనేత శివశంకర్ ఆదర్శం**

**కొత్తూరు, అక్టోబరు 12, ప్రభాతవార్త:** ఎవరో వస్తారని..ఏదో చేస్తారని ఎదురు చూడకుండా చీకట్లో చిరుదీపం వెలిగించవోయ్ అన్నాడొక కవి. అదే బాటలో నడిచి పదిమందికి ఆదర్శంగా నిలిచారు కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్. వివరాల్లోకి వెళితే.. వర్షాల ప్రభావంతో కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని స్టేషన్ తిమ్మాపూర్ రోడ్డు అధ్వాన్నంగా మారింది. గుంతల వల్ల వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలువురు తరుచు ప్రమాదాలకుగురువుతున్నారు. ఈ మార్గంలో ప్రపంచంలో అతిపెద్దది అయిన శాంతివనం ఉంది. అక్కడ జరిగే మెడిటేషన్ శిబిరాలకు వేలాది మంది జనం అక్కడికి వస్తూ ఉంటారు. బెంగళూరు హైవేకి దారితీసే ఈ



రహదారి పనులను పర్యవేక్షిస్తున్న యువ నేత శివశంకర్ గౌడ్

మార్గంలో వందలాది ప్రవేటు వాహనాలు రాకపోకలు చేస్తారు. తీగాపూర్, చేగూరు, మల్లాపూర్, తాళ్లగూడ, అక్కివేని గూడ, గూడూరు, మక్తా గూడ తదితర గ్రామాల ప్రజలు బాహ్యప్రపంచంలోకి రావాలంటే ఈ మార్గంలోనే రాకపోకలు చేస్తారు. అయితే కనీసం తాత్కాలిక రిపేర్లు చేయటానికి కూడా సంబంధిత అధికారులు చొరవ చూపటం లేదు. ప్రతి చిన్న పనికీ ప్రభుత్వంపై ఆధారపడకుండా సమిష్టిగా చేయిచేయి కలిపి గతంలో అనేక సమస్యల భరతం పట్టిన ఉదంతాలు తెలుగురాష్ట్రాలలో అనేకం ఉన్నాయి. అదే స్ఫూర్తిని అందిపుచ్చుకున్న శివశంకర్ గౌడ్ తిమ్మాపూర్ రోడ్డుపై నిత్యం వాహనచోదుకులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై స్పందించారు. ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని.. పనులు చేయటంలేదని నిందిస్తూ కూర్చోకుండా



మరమ్మతులకు ముందు అధ్వానంగా ఉన్న రోడ్డు



మరమ్మతుల అనంతర దృశ్యం

తనవంతుగా రహదారి అభివృద్ధికి తోడ్పడాలని రంగంలోకి దిగారు. అర కిలోమీటర్ల మేర అధ్వాన్నంగా మారిన ఈ రహదారి కోసం రూ.30 వేల ఖర్చును తన సొంతంగా భరించి టిప్పర్ల ద్వారా నల్లమట్టి తెప్పించారు. డోజర్ సహాయంతో రోడ్డు లెవెల్ చేయించారు. ఈ పనులను స్వయంగా దగ్గర ఉండి పర్యవేక్షి ంచారు. రహదారి సమస్యకు మోక్షం రావడంతో స్థానికులు శివశంకర్ గౌడ్‌ను అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా వన్నాడ శివశంకర్ మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బంది కలిగితే చూస్తూ ఊరుకోవడం సరికాదన్నారు. అధికారులు, ప్రభుత్వం మీదకు నెట్టివేయకుండా, సాధ్యమైనంతవరకు వాటి పరిష్కారానికి ఎవరికి వారు స్వచ్ఛందంగా చొరవ చూపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వసుపుల మహేందర్, డోలి శ్రీనివాస్, ఎండి రఫీక్, మాజీ వార్డ్ సభ్యుడు అరుణ్, గణేష్, పాశం అంజి, శ్రీకాంత్, వినోద్, సాయి, ఈశ్వర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



ధ్వజస్తంభ ప్రతిష్టాపన దృశ్యం

## వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ

**దుద్యాల్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని హకీంపేట్ గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆదివారం దేవతా విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా సాగింది. రెండు రోజులపాటు నిర్వహించిన వేడుకల్లో భాగంగా భారీ ధ్వజస్తంభం, నవగ్రహాలు, ఆలయంలో వీరభద్రేశ్వర స్వామి, రేణుకచార్య విగ్రహాల ు ప్రతిష్ఠించారు. ఈ వేడుకల ు తిలకించడానికి గ్రామానికి చెందిన మహిళలు, పురుషులు, చిన్నారులు, యువతి యువకులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తుల శివనామ స్మరణతో అనంతరం ఆలయ పరిసరాలు మార్మోగాయి. అనంతరం శివ పార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి మహిళలు బోనాలు సమర్పించారు. దీంతో గ్రామంలో రెండు రోజులుగా భక్తి పరవశం నిండుకుంది. గ్రామానికి చెందిన మహిళలు, ఆడపడుచులు అందరు ఈ వేడుకలకు హాజరు కావడంతో గ్రామంలోని ప్రతి ఇంటిలో సందడి సందడిగా నెలకొంది. గ్రామానికి చెందిన గజ్జెల నర్సింహా రెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకుని ఈ వేడుకల ు నిర్వహించారు. గ్రామస్తులు సైతం వేడుకల ు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

## సిమెంటు ఇటుకతో కొట్టి.. భర్తను హతమార్చిన భార్య

**కేశంపేట, అక్టోబరు 12 ప్రభాతవార్త :** కేశంపేట మండల కేంద్రంలో సిమెంట్ ఇటుకతో కొట్టి భర్తను చంపిన భార్య ఉదంతమిది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేశంపేట మండల కేంద్రంలోని ఎస్సీ కాలానికి చెందిన కొప్పు కుమార్ గత కొంతకాలంగా మద్యానికి బానిసై నిత్యం భార్య మాధవితో గొడవ పడుతున్నాడు. శనివారం రాత్రి మద్యం సేవించి వచ్చి భార్యతో ఘర్షణకు దిగాడు. దీంతో విసిగి వేసారిన మాధవి తన భర్త నిద్రిస్తున్న సమయంలో సిమెంట్ ఇటుకతో తలపై దాడిచేసింది. తీవ్రంగా గాయపడిన కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం ఎవరికి తెలియకుండా ఉండేందుకు ఇంటి ముందరే ఉన్న నీటి సంపులో మృతదేహాన్ని పడేసింది. మృతుడి కుమారుడైన సుశాంత్, సోదరుడు జంగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నరహరి తెలిపారు.

## కుమారుడ్ని హత్యచేసి..

**షాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త :** హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించిన సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. గత వారం రోజుల క్రితం మండల పరిధిలోని కురువగూడ గ్రామంలో దాదే బాల కృష్ణ (45)ను తండ్రి నర్సింలు, మృతుని సోదరుడు రాఘవేందర్ కలిసి హత్య చేశారు. హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు చున్నీతో ఇంట్లోనే ఉరివేశారు.

